పదోన్నతుల అక్రమాలపై నోరువిప్పాలి

సికింద్రాబాద్, ఆగస్టు 10: సీనియర్ ప్రొఫెసర్ల పదోన్నతుల్లో జరిగిన అక్రమాలపై రాష్ట్ర విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి నోరు మెదపడం లేదని ఏఐఎస్ఎఫ్ కార్యదర్శి నెల్లి సత్య శనివారం ఒక ప్రకటనలో ఆరోపించారు. విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం మౌనం అనేక అనుమానాలకు తావిస్తుందని విమర్శించారు. అక్రమాలపై నియమించిన ప్రొఫెసర్ తిరుపతిరావు కమిటీ రిపోర్టును ఎప్పుడు బహిర్గతం చేసి అక్రమార్కులపై చర్యలు తీసుకుంటారో సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. మూడేండ్లలో మూడు సార్లు సీనియర్ ప్రొఫెసర్లుగా 51 మందికి పదోన్నతులు కల్పించారని, అదేవిధంగా కొంతమందికి పదోన్నతులు కల్పించకుండా కక్షపూరితంగా అన్యాయం చేశారని అన్నారు. అక్రమాలపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు.

పై నుంచి పడి భర్త మృతి, భార్యకు తీవ్రగాయాలు

మారేడ్‌పల్లి, ఆగస్టు 10: భవనంపై పని చేస్తున్న భార్య, భర్తలు ప్రమాదవశాత్తు కిందపడి భర్త మృతి చెందగా, భార్య తీవ్ర గాయాలపాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. ఈ సంఘటన గోపాలపురం పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. ఏపీలోని శ్రీకాకుళం జిల్లాకు చెందిన భైరాగి (56), లక్ష్మి (45) భార్యభర్తలు. ఐదేళ్ల క్రితం ఉపాధి కోసం నగరానికి వచ్చి సికింద్రాబాద్‌లోని ఆవులమందలో ఉంటున్నారు. శ్రీనివాస్ అనే కాంట్రాక్టర్ వద్ద రెజిమెంటల్‌బజార్‌లోని ఓ నూతన భవనం నిర్మాణంలో కూలీలుగా పని చేస్తున్నారు. గురువారం భవనం స్లాబ్ నిర్మాణ పనులు జరుగుతున్నాయి. సాయంత్రం 5:30 గంటలకు భార్య మాల్ అందిస్తుండగా ఇద్దరూ ప్రమాదవశాత్తు కింద పడిపోయారు. తీవ్ర గాయాలపాలైన ఇద్దరినీ గాంధీ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించగా.. చికిత్స పొందుతూ భైరాగి మృతి చెందాడు. లక్ష్మి తీవ్రగాయాలతో వైద్యులు చికిత్స అందిస్తున్నారు. కాంట్రాక్టర్ శ్రీనివాస్, ఇంటి యజమానిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సమగ్ర శిశు అభివృద్ధిపై శిక్షణ

● శిక్షణ ధ్రువపత్రాలను అందజేసిన అధికారులు

సికింద్రాబాద్, ఆగస్టు 10: యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్, ఓయూ, సమగ్ర శిశు అభివృద్ధి కేంద్రం, నోట్రెడమె వర్సిటీ సంయుక్తంగా ఐదు రోజుల బోధన సిబ్బంది అభివృద్ధి కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సామాజిక, మానసిక సమగ్ర పాఠశాల అభివృద్ధి లక్ష్యంగా నూతన కోర్సుల్లో బోధన సిబ్బందికి శిక్షణ అందించారు. కోర్సును ఓయూ అనుబంధ కళాశాలలో అందించనున్నారు. సుమారు 60 కళాశాలలకు చెందిన బోధన సిబ్బంది పాల్గొన్నారు. జీసీడబ్ల్యూసీకి చెందిన డాక్టర్ నిఖిత డిసా, డాక్టర్ షాలిని, ప్రియ కటారియా వర్క్‌షాప్ నిర్వహించారు. ప్రొఫెసర్ టి.మృణాళిని, డాక్టర్ సునీత మాట్లాడుతూ తమ కళాశాలల్లో సిబ్బందికి అవసరమైన నైపుణ్యం, జ్ఞానాన్ని అందిస్తుందని చెప్పారు. కార్యక్రమం విజయవంతానికి సామాజిక, మానసిక సమగ్ర పాఠశాల అభివృద్ధి కొత్త ప్రారంభాన్ని అందిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

శిక్షణ సర్టిఫికెట్లు స్వీకరించిన అనంతరం బోధన సిబ్బంది

హనుమాన్ ఆలయంలో పూజలు

బొల్లారం, ఆగస్టు 10: కంటోన్మెంట్ బొల్లారం డౌటన్ బజార్‌లోని హనుమాన్ దేవాలయంలో శనివారం పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం హనుమాన్ సేవా ద్వారా ప్రతినెల రెండో శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఈఓ మహేందర్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రేషన్ షాపును తనిఖీ చేసిన కార్పొరేటర్

సికింద్రాబాద్, ఆగస్టు 10: రేషన్ సరుకులను వినియోగదారులకు సక్రమంగా అందించాలని సీతాఫల్‌మండి కార్పొరేటర్ హేమ సూచించారు. శనివారం సాయంత్రం డివిజన్ పరిధిలోని రేషన్ షాపులో ఆకస్మిక తనిఖీ చేశారు. ప్రభుత్వం ఇచ్చే రేషన్ సరిగ్గా అందుతుందా అని ఆమె ఆరా తీశారు. ఎలాంటి అవకతవకలు జరగకుండా ప్రజలకు పంపిణీ చేయాలని సూచించారు. కార్యక్రమంలో డీలర్ రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

జీహెచ్ఎంసీ సిబ్బందితో మాట్లాడుతున్న అల్లాడి గంగాధర్, తదితరులు

అడ్డగుట్ట, ఆగస్టు 10: బోనాల ఉత్సవాల నేపథ్యంలో ఆలయాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్నిరకాల ఏర్పాట్లు పూర్తి చేయాలని బీజేవైఏం మహంకాళీ జిల్లా కోశాధికారి అల్లాడి గంగాధర్‌యాదవ్ జీహెచ్ఎంసీ అధికారులను కోరారు. మెట్టుగూడ ఆలుగడ్డబావి కమాన్ వద్ద ఉన్న అమ్మవారి ఆలయ పరిసరాల్లో గుంతలుగా ఉన్న రోడ్డుకు మరమ్మతు చేపట్టాలని కోరుతూ శనివారం అమ్మవారి ఆలయ పరిసరాలను ఆయన పరిశీలించారు. ఈనెల 11, 12వ తేదీల్లో మెట్టుగూడలోని పలు ప్రాంతాల్లో బోనాల వేడుకలు ఉన్న నేపథ్యంలో మరమ్మతు పనులను సకాలంలో పూర్తి చేసి భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడాని ఈ సందర్భంగా ఆయన అధికారులను కోరారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, జీహెచ్ఎంసీ సిబ్బంది పాల్గొన్నారు.

సబ్‌జూనియర్ బ్యాడ్మింటన్ టోర్నీ షురూ

హైదరాబాద్, ఆట ప్రతినిధి: గచ్చిబౌలి సాయ్ గోపీచంద్ అకాడమీ వేదికగా శనివారం 10వ రాష్ట్ర స్థాయి సబ్‌జూనియర్ బ్యాడ్మింటన్ టోర్నీ మొదలైంది. బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ హైదరాబాద్ అధ్యక్షుడు చాముండేశ్వరీనాథ్ ముఖ్య అతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'క్రీడా పోటీల్లో గెలుపోటములు సహజమన్నారు. క్రీడా స్ఫూర్తి ప్రదర్శించాలని అన్నారు. కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ వంశీధర్, బ్యాడ్మింటన్ అసోసియేషన్ సభ్యులు బంగారుబాబు, ప్రశాంత్‌చంద్ర, పీసీఎస్ రావు, పాపయ్యశాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛదనం.. పచ్చదనం

జీహెచ్ఎంసీ జీవవైవిధ్య విభాగం ఆధ్వర్యంలో సనత్‌నగర్ డివిజన్‌లోని జయప్రకాశ్‌నగర్ పార్కులో శనివారం మొక్కలు నాటారు. కార్పొరేటర్ కొలను లక్ష్మిరెడ్డి జీవవైవిధ్య విభాగం ఖైరతాబాద్ సర్కిల్ మేనేజన్ జ్యోత్స్న, కాలనీవాసులు దాసుగౌడ్, సాయినాథ్‌రెడ్డి, గీతలతో కలిసి పాల్గొన్నారు. కాలనీ పార్కులో పెద్దసంఖ్యలో మొక్కలు నాటిన కార్పొరేటర్ కొలను లక్ష్మిరెడ్డి, మొక్కల పరిరక్షణ బాధ్యతలను కాలనీవాసులు విజయవంతంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కొలను బాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

- అమీర్‌పేట్

ఆత్మీయ పథంలో 25వ వర్ధంతి

మీరు ఏ లోకంలో ఉన్నా...
మీ ప్రతి అడుగు మాకు ఆదర్శం !
మీ ప్రతి విజయం మీకు స్ఫూర్తిదాయకం !!

నీతికి, నిజాయితీకి నిస్వార్థకతకు,
పరోపకారానికి మారుపేరైన
స్వర్గీయ చామకూర మల్లారెడ్డి గారు

మా నుండి భౌతికంగా దూరమై,
అప్పుడే 26 వసంతాలు గడిచినాయి.
అయినా నీవు లేవు... నీ జ్ఞాపకాలు ఉన్నాయి.
అవి మమ్మల్ని ఎప్పుడూ వెంటాడుతుంటాయి...
కర్తవ్య నిర్వహణకు సన్నద్ధం చేస్తున్నాయి.
ఎన్నటికీ మరణంలేని నీ స్మృతులతో....

ఇట్లు : మీ కుమారులు
సి.హెచ్.మల్లారెడ్డి, సి.హెచ్.నరసింహారెడ్డి, సి.హెచ్.గోపాల్‌రెడ్డి BE
Ex. Minister for LET & WCD
Govt. of Telangana
మరియు కుటుంబ సభ్యులు
92587 27209 / 92487 27210

స్వర్గీయ చామకూర మల్లారెడ్డి
మరణం : 11-08-1998

CMR GROUP OF INSTITUTIONS
Hyderabad.
MALLA REDDY UNIVERSITY
Hyderabad.

అన్నానగర్ బోనాలకు విచ్చేయండి

మంత్రికి ఆహ్వాన పత్రికను అందజేస్తున్న నాయకులు

బొల్లారం, ఆగస్టు 10: అన్నానగర్‌లో జరిగే శ్రావణమాస బోనాల ఉత్సవాలకు విచ్చేయాలని రెండో వార్డు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శ్యాంసన్‌రాజ్ శనివారం సీనియర్ నాయకులతో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, మురళి, మహేశ్, అష్రఫ్, యశ్వంత్, శ్రీకాంత్, నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర మాజీ మంత్రి, మాజీ గవర్నర్ పుంజాల శివశంకర్ జయంతిని ఉస్మానియా యూనివర్సిటీలో శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఆయన జయంతిని పురస్కరించుకుని ఆర్ట్స్ కాలేజ్ దగ్గర పలువురు ప్రొఫెసర్లు, బీసీ సంఘం నాయకులు, విద్యార్థి సంఘాల నాయకులు ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. వెనుకబడిన వర్గాలు, షెడ్యూల్డు కులాల అభ్యున్నతికి వారు ఎనలేని కృషి చేశారని గుర్తు చేసుకున్నారు.

– సికింద్రాబాద్

సమస్యల పరిష్కారానికి కృషి

నాలుగో వార్డులో స్థానికులతో మాట్లాడుతున్న రామకృష్ణ

మారేడ్‌పల్లి, ఆగస్టు 10: ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యుడు జె.రామకృష్ణ అన్నారు. శనివారం కంటోన్మెంట్ నాలుగో వార్డులోని అంబేద్కర్‌నగర్, హరిజనబస్తీ, అంబేద్కర్ సేవా సంఘం, రాంనగర్, పికెట్ ప్రాంతాల్లో బస్తీబాట నిర్వహించారు. స్థానికంగా నెలకొన్న సమస్యలను ఆయన అడిగి తెలుసున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్థానికంగా నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ పరిష్కారానికి తన వంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు. అధికారంలో ఉన్నా.. లేకున్నా బీజేపీ కార్యకర్తలు ప్రజల కోసం పని చేస్తారని తెలిపారు. స్థానికంగా నెలకొన్న సమస్యలు అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి తన కృషి చేస్తానని వెల్లడించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు విజయనంద్, రాజ మల్లేశ్, టోపీ శంకర్, నాగభూషన్‌రెడ్డి, ఓంకార్, జగన్, లక్ష్మణ్, సాయికుమార్ పాల్గొన్నారు.

స్కాలర్‌షిప్‌తో కూడిన ప్లేస్‌మెంట్స్

అమీర్‌పేట్, ఆగస్టు 11: టెక్ మహేంద్ర ఫౌండేషన్ తన సీఎస్ఆర్ బాధ్యతల్లో భాగంగా టెక్ మహేంద్ర స్మార్ట్ అకాడమీ హైదరాబాద్ తరపున నిరుద్యోగ యువతకు సప్లై చైన్ మేనేజ్‌మెంట్, వేర్‌హౌస్ మేనేజ్‌మెంట్ కోర్సుల్లో స్కాలర్‌షిప్‌తో కూడిన ప్లేస్‌మెంట్ సహకారాన్ని అందిస్తోంది. ఐటీఐ, డిగ్రీ, పీజీ కలిగి ఉన్న 19 నుంచి 28 ఏండ్ల మధ్య వయసున్న పేద యువతకు సదుపాయం ఉందని, ఆగస్టు చివరి వారంలో ప్రారంభమయ్యే కొత్త బ్యాచ్‌లో చేరే ఆసక్తి ఉన్న అభ్యర్థులు తమ దరఖాస్తులను ఎర్రగడ్డ రైతుబజార్ (మెట్రో పిల్లర్ నంబర్ ఎ980) ఎదురుగా సెయింట్ థెరిస్సా చర్చి కంపౌండ్‌లోని టెక్ మహేంద్ర స్మార్ట్ అకాడమీ ఫర్ లాజిస్టిక్స్ కార్యాలయంలో అందజేయాలన్నారు. వివరాలకు 73373 32606లో సంప్రదించాలని ప్రాజెక్ట్ మేనేజర్ పి.దీప్తి కోరుతున్నారు.

నలుగురు నిందితుల రిమాండ్

- రెండు బైకులు స్వాధీనం

మారేడ్‌పల్లి, ఆగస్టు 10: ద్విచక్ర వాహనాలను దొంగిలిస్తూ తప్పించుకొని తిరుగుతున్న నలుగురు నేరస్తులను కార్ఖానా, గోపాలపురం పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసుల వివరాల ప్రకారం.. నాంపల్లికి చెందిన ఎండీ ఇర్ఫాన్‌ఖాన్ (24), ఎండీ అజహర్ (25), అఫుపురాకు చెందిన ఎండీ ఇమ్రాన్‌ఉద్దీన్ (26), సిద్దిపేటకు చెందిన నెవూరు రత్నాకర్‌రెడ్డి (34) కాలనీల్లో పార్కింగ్ చేసిన వాహనాలను చోరీ చేసి, అమ్మితే వచ్చిన డబ్బుతో జల్సాలు చేస్తున్నారు. జూలై 29న కార్ఖానా పోలీసు స్టేషన్ పరిధిలోని విక్రంపురికాలనీలో ఇంటి ముందు పార్కింగ్ చేసిన హోండా యాక్టివాను ఇర్ఫాన్‌ఖాన్, అజహర్, ఇమ్రాన్ కలిసి ఎత్తుకెళ్లారు. అదేవిధంగా గోపాలపురం పోలీసు స్టేషన్ పరిధిలో రత్నాకర్‌రెడ్డి స్పెండర్ ప్లస్‌ను చోరీ చేశాడు. బాధితుల ఫిర్యాదుతో దర్యాప్తు ముమ్మరం చేసిన గోపాలపురం, కార్ఖానాల పోలీసులు శనివారం నలుగురు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. రెండు ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నారు. కాపలా లేని ప్రదేశాల్లో వాహనాలు నిలిపే సమయంలో అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు.

సమరయోధులు.. చిరస్మరణీయులు

సికింద్రాబాద్, ఆగస్టు 10: స్వతంత్ర దినోత్సవ వారోత్సవాల సందర్భంగా బీజేపీ నేతల పిలుపుతో స్వతంత్ర సమరయోధులు, మహనీయుల విగ్రహాల శుద్ధి కార్యక్రమం శనివారం నిర్వహించారు. బౌద్ధనగర్ డివిజన్‌లో అధ్యక్షుడు హనుమంతుముదిరాజ్ అధ్యక్షతన మహాత్మా గాంధీ, బాబాసాహెబ్ డాక్టర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రాం విగ్రహాలను శుభ్రం చేసి క్షీరాభిషేకం చేశారు. మహనీయులకు త్యాగాలు, వారి పోరాటాలను స్మరించుకున్నారు. వారి ఆశయ సాధనకు అందరం పునరంకితం కావాలని మేకల సారంగపాణి అన్నారు. కార్యక్రమంలో బీజేపీ మహంకాళి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి, మేకల కీర్తిహర్ష కిరణ్, సత్యనారాయణ, విశ్వనాథ్, రాజ్‌కుమార్, కుమార్, శ్యామ్ రాజ్, కొమురయ్య, నాగరాజు, సుబ్బారావు, వనమాల శ్రీనివాస్, దేవేందర్, అరవింద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పార్సిగుట్ట చౌరస్తాలో మహనీయులకు నివాళులర్పిస్తున్న నాయకులు

గాంధర్మం- 2 ఆవిష్కరణ

గాంధర్మం-2 ఆవిష్కరిస్తున్న డాక్టర్ కేవీ రమణాచారి తదితరులు

సికింద్రాబాద్, ఆగస్టు 10: ఉస్మానియా యూనివర్సిటీ ప్రాంగణంలోని ఆంధ్ర మహిళా సభ కాన్ఫరెన్స్ హాలులో నవ్య నాటక సమితి, తెలంగాణగా సంగీత నాటక అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం జాతీయస్థాయి సదస్సు జరిగింది. అందులో గాంధర్మం-2గ్రంథాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పూర్వ సలహాదారుడు డాక్టర్ కేవీ రమణాచారి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జి.వసుంధర, డాక్టర్ కళాకృష్ణ, నిష్టల సుధామాల, డాక్టర్ పి. ఇందిర, హేమ పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఓబీసీ వైస్‌చైర్మన్‌గా వేద్‌ప్రకాశ్

బన్సీలాల్‌పేట్, ఆగస్టు 10: తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఓబీసీ విభాగం వైస్ చైర్మన్‌గా న్యూబోయిగూడకు చెందిన న్యాయవాది ఏబీ వేద్‌ప్రకాశ్ యాదవ్ నియమితులయ్యారు. న్యూఢిల్లీలో ఏఐసీసీ ఓబీసీ విభాగం జాతీయ చైర్మన్ కెప్టెన్ అజయ్‌సింగ్ యాదవ్ ఆయనకు నియామకపత్రం అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వేద్ ప్రకాశ్ మాట్లాడుతూ తాను జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శిగా, తెలంగాణ అడ్వకెట్స్ జేఏసీ అధ్యక్షుడిగా పనిచేస్తున్నానని అన్నారు. ఎన్నో ఏండ్లుగా కాంగ్రెస్ పార్టీలో చురుగ్గా పనిచేస్తున్న తనపై నమ్మకంతో టీపీసీసీ ఓబీసీ విభాగం వైస్ చైర్మన్‌గా నియమించిన జాతీయ చైర్మన్‌కు ధన్యవాదాలు తెలిపారు.

నటి లావణ్య త్రిపాఠి సందడి

శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ప్రముఖ నటి లావణ్య త్రిపాఠి శనివారం సందడి చేసింది. వివేకానందనగర్ డివిజన్‌లోని జాతీయ రహదారి పై ఏర్పాటు చేసిన నారాయణీ సిల్క్ షోరూమ్‌ను నిర్వాహకులతో కలిసి లావణ్య త్రిపాఠి ప్రారంభించారు. అనంతరం అభిమానులతో సెల్ఫీలు దిగి సందడి చేశారు. సంప్రదాయ వస్త్రధారణతో మన సంస్కృతి మరింత ప్రతిబింబిస్తుందని పేర్కొన్నారు.

– మియాపూర్

ఆలయ క్లర్కుకు సన్మానం

సికింద్రాబాద్, ఆగస్టు 10: నామాలగుండు వీరాంజనేయ స్వామి ఆలయంలో 17 ఏండ్లుగా సేవలందించి బదిలీపై వెళ్తున్న క్లర్కు జగపతిని ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. శనివారం జరిగిన వీడ్కోలులో కార్యక్రమంలో సికింద్రాబాద్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రావు, బీఆర్ఎస్ నేత నాందేవ్, ఆలయ కమిటీ సభ్యులు చైర్మన్ చందర్, కైలాష్ అరుణ్‌కుమార్, అర్చకులు పాలకుర్తి ప్రణవ్‌కుమార్, వేణు పంతులు, టెంపుల్ రాము, న్యాయవాది గోవర్ధన్ పాల్గొన్నారు.

కంటోన్మెంట్ బాలంరాయిలోని క్లాసిక్ గార్డెన్‌లో శనివారం విల్లా మేరీ డిగ్రీ కళాశాల ఫ్రెషర్స్ డే ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థినులు ఆట, పాటలతో సందడి చేశారు. హిందీ, సినీ గేయాలపై ఆకర్షించే రీతితో విద్యార్థుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా నిర్వహించిన మిస్ ఫ్రెషర్ పోటీల్లో భాగంగా విద్యార్థులు చేసిన ర్యాంప్ వాక్ విశేషంగా ఆకట్టుకుంది. ఎక్స్యూబేరెంట్స్ పేరుతో నిర్వహించిన వేడుకలకు ప్రిన్సిపాల్ ఫిలోమినా, ప్రముఖ మోడళ్లు సంజన, నీలకంఠం, శ్రీలేఖ తదితరులు హాజరయ్యారు.

– మారేడ్‌పల్లి

సన్‌షైన్ దవాఖానలో వ్యాక్సినేషన్ కేంద్రం

బేగంపేట్ ఆగస్టు 10: బేగంపేట్ సన్‌షైన్ ఆసుపత్రిలో వ్యాక్సినేషన్ సెంటర్‌ను ఆసుపత్రి ఎండీ, చీఫ్ రోబోటిక్ జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జన్ డాక్టర్ గురువారెడ్డి శనివారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. దేశంలో పెద్ద వారు వ్యాక్సినేషన్‌పై నిర్లక్ష్యం వహిస్తున్నట్టు తెలిపారు. వైద్యులు ప్రజల్లో అవగాహన కల్పించడంతోపాటు ప్రస్తుతం ఉన్న వ్యాక్సినేషన్ తీసుకునే విధంగా సెంటర్‌ను ప్రారంభించినట్టు తెలిపారు. న్యూమోనియా, ఇన్ఫ్లుఎంజా, టీటీ, టీటాప్, టేటినస్, హైపటైటిస్ బి, సింగిల్స్, వంటి పెద్దలకు ఉపయోగపడే ఇమ్యునైజేషన్ వ్యాక్సిన్ అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కార్యక్రమంలో సన్‌షైన్ వైద్యులు డాక్టర్ రఘునాథ్‌రెడ్డి, లక్ష్మణ్‌బాబు, శీరిష్, స్వాతిరెడ్డి, ప్రశాంత్‌కుమార్, నవవికాస్, సీఈవో సుధాకర్‌జాదవ్ పాల్గొన్నారు.

PUBLIC NOTICE

Public are hereby informed that my client ICICI HFL., having its regional office at Kukatpally, are proposing to consider a finance in file No. 77936364353, to be advance to G. Ram Kumar who entered in to agreement of sale from their rightful owner Mr. LIU KUO YUAN with respect to the property all that the Entire Fourth Floor, of "RAMALEELA'S GAJALAKSHMI ESTATES" admeasuring 1500 Sft.,(Including common area) together with proportionate undivided share of land admeasuring 42 Sq. yards on the premises No. 8-3-214/7/1, Situated at Srinivasa Nagar Colony (West) who in turn purchased same through Regd., AGPA No. 3558/2011.

If any person/s has/have any objection for the loan to be advanced by my client are any matter of claims in respect of the said property, the same may be intimated to the undersigned in writing within 10 days from the date of the publication of this notice, failing which my client may consider the loan application in favor of G. Ram Kumar any objections there after shall not be entertain and shall be deemed to have been waived.

M/S ARUN AND ASSOCIATES
ROOM NO:6
Srinath Commercial Complex SD. Road, Patny Center, Secunderabad-03.
Ph : 8008059359, 9494512513